# చెప్పింది చేతల్లో చేసి చూపెట్టడం..

# వనమా నైజం..

- పేదల జీవితాలలో వెలుగులు నింపుతాం..
- కొత్తగూడెం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను దశల వారిగా నేరవేరుస్తున్నా..
- కేసిఆర్ టికెట్ ఇచ్చారు నన్ను ఆశీర్వదించి గెలిపించండి
- మాయమాటలు చెప్పి డబ్బు సంచులతో దిగుమతి అయ్యేవారికి బుద్ది చెప్పండి
- కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు
- కొత్తగూడెం పట్టణంలోని పలు వార్డుల్లో రూ.5 కోట్ల అభివృద్ధి పనులకు భూమి పూజ
- ఎమ్మెల్యే వనమాకు అపూర్వ స్వాగతం పలికిన బస్తీ వాసులు

**శామ్, ఆగష్టు29(కెరటం ప్రతినిధి)**

చెప్పింది చేతల్లో చూపెట్టడం.. వనమా నైజం.. అని, పేదల జీవితాలలో వెలుగులు నింపుతామని, కొత్తగూడెం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను దశల వారిగా నేరవేరుస్తున్నానని, కేసిఆర్ టికెట్ ఇచ్చారు నన్ను ఆశీర్వదించి గెలిపించాలని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం రోజు కొత్తగూడెం పట్టణంలోని బూడిదగడ్డ, పాత కొత్తగూడెం, గౌతం నగర్, సుతారి బస్తి, గంగ హుస్సేన్ బస్తి, ఫ్యూన్ బస్తిలలో భారీ ఎత్తున పాదయాత్ర చేసి, సుమారు రూ.5కోట్ల అభివృద్ధి పనులకు కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు భూమి పూజ చేసి పనులు ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల జీవితాలలో వెలుగులు నింపుతామని, వారి దీవెనలతో ముందుకు పోతామన్నారు. కొత్తగూడెం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను దశల వారిగా నేరవేరుస్తున్నానని, తెలంగాణ అభివృద్దిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. సీఎం కేసిఆర్ పార్టీ టికెట్ ఇచ్చారని, మరలా తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. మాయమాటలు చెప్పి డబ్బు సంచులతో దిగుమతి అయ్యేవారికి బుద్ది చెప్పాలని, కొత్తగూడెంలో ఏమి అభివృద్ధి చేసారో, ఎన్నికల్లో నిలబడ్డవారు శ్వేతపత్రం విడుదల చేసి, పోటీ చేయాలన్నారు. కొత్తగూడెం అభివృద్ధిలో వనమా ముద్ర ఎవరూ చెరపలేనిదని, కొత్తగూడెం పట్టణ ప్రజల చిరకాల వాంచ అయిన క్రమబద్దీకరణ పట్టాలను అందించామని, ఇది ఒక చరిత్ర అన్నారు. కొత్తగూడెం పట్టణ ప్రజలకు 24 కిలోమీటర్ల దూరంలో ఉన్న కిన్నెరసాని



జలాలను కొత్తగూడెం, రామవరం పట్టణాలకు అందిస్తున్న ఘనత తనదేనని, కొత్తగూడెం పట్టణంలోని ప్రధానమైన ముర్రేడు బ్రిడ్జి, రైల్వే అండర్ బ్రిడ్జి, గోధుమ వాగు బ్రిడ్జి, పెనుబల్లి బ్రిడ్జిలను తానే కట్టించానన్నారు. రూ.3 వేల కోట్లతో కొత్తగూడెం నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులను ఉరకలు పెట్టిస్తున్నానని, సొంత స్థలం ఉన్న 3000 మందికి పక్కా గృహాలను కట్టిస్తామన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం నా జన్మ భూమి, పుణ్య భూమి, ఖర్మ భూమి అని, స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాల పాలనలో కొత్తగూడెం, పాలంచ మున్సిపాలిటీలకు ఒకేసారి రూ.215 కోట్లు మంజూరు కావడం ఒక చరిత్ర అన్నారు. కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిపారని, ఏదిఏమైనా కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలను గుండెల్లో పెట్టుకుంటానని, కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు తెలంగాణాకు అన్యాయం చేస్తున్నాయని, 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొన్నానని, పిరికివాడి వలే పారిపోయేవాడిని కాదన్నారు. కచ్చితంగా కొత్తగూడెం నుండి పోటి చేసి భారీ మెజారిటితో గెలుస్తానని, సూర్యచంద్రులు ఉన్నంతవరకు సీఎం కేసిఆర్ చేసిన అభివృద్ధి మరువరానిదని, రాష్ట్రంలో 46 లక్షల మంది పేదలకు పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం, తెలంగాణ రాష్ట్రమేనని తెలిపారు.

**ఎమ్మెల్యే వనమాకు అపూర్వ స్వాగతం**

కొత్తగూడెం పట్టణంలో పర్యటించి రూ.5కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడానికి విచ్చేసిన ఎమ్మెల్యే వనమా కు ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. పూలతో ముంచెత్తారు, డప్పు వాయిద్యాలతో, భాణా సంచా కాలుస్తూ ప్రదర్శన జరిగింది. ద్విచక్ర వాహానాల భారీ ర్యాలీ జరిగింది. అభివృద్ధి చేసింది మీరే, మిమ్మల్నే గెలిపిస్తామని మహిళలు చెప్పటం విశేషం. ఈ కార్యక్రమములో వనమా రాఘవేందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, నాయకులు కాసుల వెంకట్, ఎం.ఎ. రజాక్, కౌన్సిలర్లు విజయ్, పరమేష్ యాదవ్, సుజాత, కోలాపురి ధర్మరాజు, పల్లపు లక్ష్మన్ అంబుల వేణు, బండి నరసింహ, వేముల ప్రస్సాద్, కో-ఆప్సన్ సభ్యులు దూడల బుచ్చయ్య, జక్కుల సుందర్, బిఆర్ఎస్ నాయకులు మసూద్, సుందర్ రాజు, మాదా శ్రీరాములు, కూరపాటి సుధాకర్, 22వ వార్డు యాకుబ్, మండల అద్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, మున్నా, ఈశ్వర్, బుడ్డి, ఇక్బాల్, భవాని, పిల్లి కుమార్, విజయ్, నాగరాజు, మునీల, కర్రి అపర్ణ, చల్లా భాస్కర్, నాగేందర్, జానీ, కాళీ, సాంబా రెడ్డి, అరుణ్, హమీద్, గౌస్, మజీద్, కొయ్యడ శ్రీను, రాజేందర్, మరియు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్థానిక వార్డులలోని ప్రజలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.







## కలెక్టర్‌ను కలిసిన భద్రాచలం, కొత్తగూడెం ఈవోలు

**శామ్, ఆగష్టు29(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం పట్టణంలోని శ్రీ విజయ విఘ్నేశ్వరస్వామి దేవస్థానం ఈవో కె.సులోచన, భద్రాచలం-శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవో మంగళ వారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీ స్వామివార్ల ప్రసాదం అందజేసి, అర్చకస్వాములతో ఆశీర్వచనం చేయించారు. అనంతరం శాలువాలు కప్పి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలను ఘనంగా సత్కరించారు.

